# అభివృద్ధిలో ప్రపంచంతోనే తెలంగాణ పోటీ





హైదరాబాద్ పెన్ పవర్: అభివృద్ధిలో ప్రపంచంతోనే తెలంగాణ పోటీ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్.. శనివారం (ఏప్రిల్ 19) జపాన్ తెలుగు సమాఖ్య కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధిలో జపాన్?లోని తెలుగు వారు భాగం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగంలో ప్రగతి సాధించామని.. రాష్ట్రంలో త్వరలోనే డ్రై పోర్ట్ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు.

- మిగతా 3లో...


# పెన్ పవర్
## తెలంగాణ రౌండప్
ఆదివారం | 20 ఏప్రిల్ 2025 | పేజీలు 8


కుత్బుల్లాపూర్ సర్కిల్-25 ఉప కమిషనర్‌కి మరోసారి ఫిర్యాదు..





ఫిర్యాదు అనంతరం మీడియాతో మాట్లాడుతున్న ఆకుల సతీష్ టీమ్..

## బీఆర్ఎస్- కాంగ్రెస్..!
# దొందూ దొందే..!

ఫాక్స్‌సాగర్ నాలాపై స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణానికి జాప్యంపై ఆకుల సతీష్ ఆగ్రహం..

- చిత్తశుద్ధి లేని ప్రజాప్రతినిధులు..! నిర్లక్ష్య వైఖరితోఅధికారుల వ్యవహార శైలి..
- 2021-22లో రూ.56 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే ప్రకటన..!
- హ్యాట్రిక్ ఎమ్మెల్యే హామీలు నీటి మూటలేనా..? అంటూ ఆకుల సతీష్ ఎద్దేవా..
- నాడు బీఆర్ఎస్ ప్రభుత్వానికి..! నేడు కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఏది..?
- జీహెచ్ఎంసి ప్రజావాణి ఫిర్యాదులను బేఖాతర్ చేస్తున్నారని ఆరోపణ..
- ప్రజావాణి తక్షణ పరిష్కార మార్గం అంటే ఇదేనా అంటూ ఎద్దేవా చేసిన సతీష్..

-2లో

## అనుమతుల్లేని హోర్డింగ్‌లపై..!
# హైడ్రా కొరడా..!

దుండిగల్ మున్సిపల్ పరిధి బహదూర్ పల్లి, గండిమైసమ్మలో తొలగింపు..




బహదూర్‌పల్లిలో ఓ అక్రమ హోర్డింగ్ తొలగింపు..

- దుండిగల్ మున్సిపల్ పరిధిలో హైడ్రా ఆధ్వర్యంలో హోర్డింగ్‌లు తొలగింపు..
- అక్రమ హోర్డింగ్‌లతో వ్యాపారం చేస్తున్న వాటిని గుర్తించిన హైడ్రా..
- హోర్డింగ్‌ల తొలగింపులో సిఫార్సులకు తావులేకుండా హైడ్రా కఠినత్వం..
- గండిమైసమ్మలో హోర్డింగ్‌లతో పాటు ఓ బస్‌షెల్టర్, తొలగించిన సిబ్బంది..
- బహదూర్‌పల్లిలో వ్యాపారాత్మకంగా అక్రమ భారీ హోర్డింగ్‌లు..

-3 లో

## మే 20న కార్మికుల సమ్మెకు
# బీఆర్ఎస్ మద్దతు

- కార్మికుల పట్ల కేంద్రం వైఖరి దుర్మార్గంగా ఉందని వ్యాఖ్య
- బీజేపీ మొదటి నుంచి కార్మిక వ్యతిరేక పార్టీ అని ఆరోపణ
- రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనతో ప్రజలు విసిగిపోయారన్న హరీశ్ రావు



హైదరాబాద్ పెన్ పవర్:కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20వ తేదీన దేశవ్యాప్త కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు బీఆర్ఎస్ సీనియర్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు స్పష్టం చేశారు. నేడు సిద్దిపేటలో కార్మిక సంఘాలు నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ, కార్మికుల పట్ల కేంద్రం ప్రభుత్వ వైఖరి దుర్మార్గంగా ఉందని విమర్శించారు. బీజేపీ మొదటి నుంచి కార్మిక వ్యతిరేక పార్టీ అని ఆరోపించారు. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనతో ప్రజలు విసిగిపోయారని అన్నారు. కాంగ్రెస్ పాలనలో కనీసం ఆసుపత్రుల్లో కూడా మందులు అందుబాటులో లేవని ఆయన ఆరోపించారు. ఈఎస్ఐ ఆసుపత్రి పరిస్థితి మరింత దారుణంగా ఉందని అన్నారు.

కుత్బుల్లాపూర్ సర్కిల్-25 ఉప కమిషనర్‌కి మరోసారి ఫిర్యాదు..






ఫిర్యాదు అనంతరం మీడియాతో మాట్లాడుతున్న ఆకుల సతీష్ టీమ్..

# బీఆర్ఎస్- కాంగ్రెస్..! దొందూ దొందే..!

## ఫాక్స్‌సాగర్ నాలాపై స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణానికి జాప్యంపై ఆకుల సతీష్ ఆగ్రహం..

- చిత్తశుద్ధి లేని ప్రజాప్రతినిధులు..! నిర్లక్ష్య వైఖరితోఅధికారుల వ్యవహార శైలి..
- 2021-22లో రూ.56 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే ప్రకటన..!
- హ్యాట్రిక్ ఎమ్మెల్యే హామీలు నీటి మూటలేనా..? అంటూ ఆకుల సతీష్ ఎద్దేవా..
- నాడు బీఆర్ఎస్ ప్రభుత్వానికి..! నేడు కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఏది..?
- జీహెచ్ఎంసి ప్రజావాణి ఫిర్యాదులను బేఖాతర్ చేస్తున్నారని ఆరోపణ..
- ప్రజావాణి తక్షణ పరిష్కార మార్గం అంటే ఇదేనా అంటూ ఎద్దేవా చేసిన సతీష్..


GHMC

Greater Hyderabad Municipal Corporation

Grievance Acknowledgement

Date : 03-02-2025

Department : Engineering - Others

Grievance Mode : Praja Vani

Locality : Quthbullapur-Quthbullapur

Dear Mr/Mrs A Satish,

Your Grievance regarding Engineering - Others has been registered with Grievance ID 302255100509 and will be shortly attended by Sri Lakshmi Ganesh-EE/ENG(9701365503) .

Gist of Complaint: Traffic Jam at Qutbullapur to Suchitra as existing bridge is to small - Please construct new bridge-Reg

Thank You

INCHARGE


Please visit www.ghmc.gov.in, MYGHMC Mobile App or call 040-21111111, Dial 100 for status Updates

జీహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో 2025 ఫిబ్రవరి 3న దరఖాస్తు చేసిన రశీదు..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఏప్రిల్ 19:** ఫాక్స్ సాగర్ నాలాపై స్టీల్ బ్రిడ్జి నిర్మాణానికి సుమారు మూడేళ్ళుగా పనులు కూడా ప్రారంభించలేదని ఆకుల సతీష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని షాపూర్ నుండి సుచిత్ర వెళ్లే పైప్‌లైన్ రోడ్‌లోని ఫాక్స్ సాగర్ నాలాను దాటేందుకు స్టీల్ బ్రిడ్జి నిర్మాణానికి 2021%-%22 లో రూ.56 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు ప్రకటించారు.. స్ట్రాటజిక్ రోడ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ (ఎస్ఆర్‌డిపి) ద్వారా ఈ బ్రిడ్జి నిర్మిస్తామని గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రస్తుత ఎమ్మెల్యే వివేకానంద హామీలు ఇచ్చారు.. హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా చెప్పుకునే ముందు వాగ్దానాలు కూడా అమలు చేస్తే బాగుంటుందని ఆకుల సతీష్ ఎద్దేవా చేశారు.. మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన వివేకానంద హామీలు నీటిమూటలేనని నిరూపించారని సతీష్ విమర్శించారు..ఎన్నికల సమయంలో ఓట్ల కోసం ప్రజలను మోసం చేసిన టీఆర్ఎస్ ప్రభుత్వంతో పాటు, ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా ఈ విషయంలో చిత్తశుద్ధి లేదని ఆకుల సతీష్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు..

## జీహెచ్ఎంసి ప్రజావాణి ఫిర్యాదులు బుట్ట దాఖలు..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేసిన ప్రజావాణి కార్యక్రమాన్ని అధికారులు అబాసుపాలు చేస్తున్నారు.. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులకు తక్షణ పరిష్కారం చూపించాలనే దృఢ సంకల్పంతో అమలు చేసినప్పటికీ ఆచరణలో జరగటం లేదు.. ఫాక్స్‌సాగర్ నాలాపై స్టీల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టడానికి అనేకమార్లు కుత్బుల్లాపూర్ సర్కిల్-25 ఉప కమిషనర్‌కి, జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం ప్రజావాణిలో ఫిర్యాదులు చేసినప్పటికీ, అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం బాధాకరం అంటూ ఆరోపించారు..


Akula Satish,
Quthbullapur assembly
#9912345194

19-4-2025

To,

The Deputy Commissioner (DC)

Qutbullapur Circle,GHMC

Qutbullapur, Hyderabad.

Subject: కుత్బుల్లాపూర్ నుండి సుచిత్ర వెళ్లే మార్గంలో రోజు ట్రాఫిక్ జామవుతున్న పైప్ లైన్ దగ్గర ప్రస్తుతం ఉన్న13 ఫీట్ల చిన్న బ్రిడ్జ్ తొలగించి, తక్షణమే ఫోర్ లైన్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలి.

Respected sir..

## తక్షణ చర్యలు తీసుకోకపోతే జిహెచ్ఎంసి ముట్టడిస్తాం..

నిధులు మంజూరు చేసినట్లు ప్రకటించి మూడేళ్ళు గడిచినా..! ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైందని ఆకుల సతీష్ అన్నారు.. పైప్‌లైన్ రోడ్డులో మంజూరైన ఎస్ఆర్‌డిపి నిధులతో స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టకపోతే జీహెచ్ఎంసి కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆకుల సతీష్ హెచ్చరించారు.. ప్రజా శ్రేయస్సు కోరి తాము ఎంత దూరమైనా వెళ్తామని అన్నారు.. ప్రస్తుత ఇరుకు రోడ్డులో వెళ్తున్న వాహనదారులు ఉదయం, సాయంత్రం తీవ్రంగా ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు.. ఇప్పటికే నిధులు మంజూరైన నేపథ్యంలో, ఏప్రిల్ నెలలో టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి, వేసవి కాలంలో పనులు ప్రారంభించాల్సిందిగా ఆకుల సతీష్ డిమాండ్ చేశారు.. తద్వారా వర్షాకాలానికి ముందు బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యే అవకాశం ఉంటుందని అన్నారు.. ఏప్రిల్ నెలలో టెండర్లు ఖరారు చేయకపోతే, మే మొదటి వారంలో జిహెచ్ఎంసి కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో నల్ల జై శంకర్ గౌడ్, చందు, అరుణ్ రావు, శ్యామ్ కిరణ్ రెడ్డి, ఎల్ల స్వామి, తేజ తదితరులు పాల్గొన్నారు..

- దుండిగల్ మున్సిపల్ పరిధిలో హైడ్రా ఆధ్వర్యంలో హోర్డింగ్‌లు తొలగింపు..
- అక్రమ హోర్డింగ్‌లతో వ్యాపారం చేస్తున్న వాటిని గుర్తించిన హైడ్రా..
- హోర్డింగ్‌ల తొలగింపులో సిఫార్సులకు తావులేకుండా హైడ్రా కఠినత్వం..
- గండిమైసమ్మలో హోర్డింగ్‌లతో పాటు ఓ బస్‌షెల్టర్, తొలగించిన సిబ్బంది..
- బహుదూర్‌పల్లిలో వ్యాపారాత్మకంగా అక్రమ భారీ హోర్డింగ్‌లు..




బహుదూర్‌పల్లిలో ఓ అక్రమ హోర్డింగ్ తొలగింపు..

# అనుమతుల్లేని హోర్డింగ్‌లపై..! హైడ్రా కొరడా..!

## దుండిగల్ మున్సిపల్ పరిధి బహుదూర్ పల్లి, గండిమైసమ్మలో తొలగింపు..



**దుండిగల్, పెన్ పవర్, ఏప్రిల్ 19:** అనుమతులు తీసుకోకుండా అక్రమంగా ఏర్పాటు చేసిన వ్యాపారాత్మక ప్రకటనల హోర్డింగ్‌ల తొలగింపు ప్రక్రియను హైడ్రా ముమ్మరం చేసింది.. కనీస నిబంధనలు పాటించకుండా..! సంబంధిత మున్సిపల్ శాఖ నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా.! హోర్డింగ్‌లు ఏర్పాటు ప్రమాదకరంగా మారాయని హైడ్రా హోర్డింగ్‌లను తొలగింపు చర్యలు చేపడుతుంది..! ముఖ్యంగా ఇళ్లపైన, రహదారిపై, అక్రమంగా పెట్టిన భారీ ప్రకటనల బోర్డులతో పాటు, క్యాండిల్ బోర్డులను, రోడ్లపై అక్రమంగా నిర్మించిన బస్‌షెల్టర్‌లను సైతం హైడ్రా తొలగింపు ప్రక్రియ ప్రారంభించింది.. వాతావరణంలోని మార్పులతో, వేగంగా వీచే ఈదురు గాలులకు హోర్డింగ్‌లు పడిపోవడం, కొన్నిసార్లు ప్రాణనష్టం జరిగిన సందర్భాలు లేకపోలేదు.. ఇలాంటి ప్రమాదాలను అరికట్టడానికి ప్రభుత్వ ఆదేశాలతో హైడ్రా కమిషనర్ ఏ.వి.రంగనాథ్ ఐపీఎస్ ఈ హోర్డింగ్‌ల తొలగింపు చేపట్టారు..

### దుండిగల్ మున్సిపల్ పరిధిలో..

దుండిగల్ మున్సిపల్ పరిధిలో హైడ్రా ఆధ్వర్యంలో, మున్సిపల్ సమన్వయంతో భారీ ప్రకటన బోర్డులను తొలగించే ప్రక్రియను శనివారం ప్రారంభించారు.. ముఖ్యంగా ప్రైవేటు భవనాలపై అనుమతి లేని అక్రమ ప్రకటనల బోర్డులు, అత్యంత ప్రమాదకరంగా తయ్యారయ్యాయి.. శనివారం గండిమైసమ్మ, నుండి బహుదూర్‌పల్లి, వరకు గుర్తించిన అధిక సంఖ్యలో ఉన్న హోర్డింగ్‌లను తొలగించే పనిలో దుండిగల్ మున్సిపల్ సిబ్బంది, హైడ్రా అధికారులు నిమగ్నమయ్యారు. అయితే ట్రాఫిక్ సమస్యలు తలెత్తడంతో శనివారం రాత్రి ఈ ప్రోగ్రామ్ కొనసాగించారు. బహుదూర్‌పల్లి బస్‌షెల్టర్‌తో పాటు, ఓ భారీ ప్రకటన బోర్డును తొలగించిన అధికారులు.. శనివారం రాత్రి గండిమైసమ్మ చౌరస్తా నుండి నలువైపులా అక్రమ హోర్డింగ్‌ల తొలగింపు చేపట్టారు.



## అభివృద్ధిలో ప్రపంచంతోనే తెలంగాణ పోటీ

- మొదటి పేజి తరువాయి

టోక్యోలో రివర్ ఫ్రంట్‌ను పరిశీలించామన్నారు. మూసీనది ప్రక్షాళనకు కొందరు అడ్డుపడు తున్నారని మండిపడ్డారు. ఢిల్లీ పరిస్థితి చూసి మనం గుణపాఠం నేర్చుకోవాలన్నారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, ఆర్ఆర్ఆర్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకమని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధిలో అందరి సహకారం అవసరమని.. ప్రపంచంతో పోటీపడేలా తెలంగాణను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు.

## చిన్నారి మాటలకు కన్నీళ్లు పెట్టుకున్న హరీశ్ రావు

హైదరాబాద్ పెన్ పవర్:సిద్దిపేటలో విద్యార్థుల కోసం 'భద్రంగా ఉండాలి.. భవిష్యత్‌లో ఎదగాలి' అనే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓ చిన్నారి మాటలకు ఆయన కంటతడి పెట్టారు. ఓ విద్యార్థిని మాట్లాడుతూ తన తండ్రి చిన్నప్పుడే చనిపోయాడని, తల్లే తనను కష్టపడి చదివిస్తోందని కన్నీళ్లు పెట్టుకుంది. ఆ చిన్నారి మాటలు విన్న హరీశ్‌రావుతో పాటు అక్కడున్న వారంతా భావోద్వేగానికి గురయ్యారు. బాలికను ఆత్మీయంగా దగ్గరికి తీసుకుని, వేదికపై తన పక్కన కూర్చోబెట్టుకుని ఆయన ఓదార్చారు.

## లావణ్య కేసులో బిగ్‌ట్విస్ట్: న్యాయం చేయకపోతే నార్సింగ్ పీఎస్ ఎదుటే ప్రాణాలు విడుస్తా..!




**హైదరాబాద్ పెన్ పవర్:**టాలీవుడ్ హీరో రాజ్ తరుణ్ , లావణ్య కేసులో రోజుకో పరిణామం చోటుచేసుకుంటుంది. ఈ మధ్య ఈ కేసు విషయంలో ఎలాంటి హడావిడి లేకపోయినా..ఇప్పుడు నార్సింగ్ పోలీస్ స్టేషనుకు లావణ్య వెళ్లడంతో మళ్లీ హాట్ టాపిక్ గా మారింది. రాజ్ తరుణ్ కుటుంబ సభ్యులు .. వారి అనుచరులపై ఫిర్యాదు చేసింది. రాత్రి సమయంలో కొంతమంది తన ఇంటి కి వచ్చి దాడి చేసేందుకు ప్రయత్నం చేశారని లావణ్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. రాజ్ తరుణ్.. అతడి తల్లిదండ్రులపై తాను ఫిర్యాదు చేస్తే పోలీసులు కేసు నమోదు చేయడం లేదని లావణ్య ఆరోపిస్తుంది. వారి వల్ల తనకు ప్రాణహాని ఉందని.. తనకు పోలీసులు న్యాయం చేయకపోతే స్టేషన్ ఎదుటే ప్రాణాలు విడుస్తానని చెబుతుంది లావణ్య.లావణ్య ఉంటున్న రాజ్ తరుణ్ ఇంటిని ఆమె వదిలి వెళ్లాలని రాజ్ తరుణ్ తల్లిదండ్రులు వాగ్వాదానికి దిగారు. అయితే ఈ విషయంలో రాజ్ తరుణ్ తల్లిదండ్రులు తనమీద 15 మందితో కలిసి ఒకేసారి దాడికి దిగారని లావణ్య ఆరోపించింది. తాజాగా ఇదే విషయంపై కంప్లయింట్ ఇవ్వడానికి హైదరాబాద్‌లోని నార్సింగి పోలీసులను ఆశ్రయించింది.

## నిమ్స్ లో బీపీ చెకప్ చాలా ఈజీ..బీపీ ఎంతుందో ఈ మిషన్ చిటికెలో చెప్పేస్తది




**హైదరాబాద్ పెన్ పవర్:**పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో రోగుల సౌకర్యార్థం కోసం బ్లడ్ ప్రెషర్ టెల్లింగ్ మిషన్ (బీటీఎం) లు ప్రారంభించింది ఆస్పత్రి యాజమాన్యం. ఆసుపత్రి సెక్యూరిటీ కార్యాలయం ఎమర్జెన్సీ బ్లాక్ దగ్గర సాంకేతిక పరిజ్ఞానంతో పని చేసే ఆటోమేటిక్ బీపీ టెల్లింగ్ మిషన్ (%దీవీ%) యంత్రాలను ఏర్పాటు చేయించారు. వీటి కోసం ప్రత్యేకంగా చిన్నపాటి గదిని సిద్ధం చేయించి, టెస్టింగ్ సమయంలో రోగి కూర్చునే విధంగా ఏర్పాట్లు చేయించారు. ఇందులో రోగి చేతిని ఉంచితే ఆటోమేటిక్ గా బీపీ, పల్స్ తో పాటు తేది , సమయంతో రిసిప్ట్ వస్తుంది. ఇది ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎంతో ఉపయోగంగా ఉంటుంది.

వేం చారిటబుల్ ట్రస్టు సంస్థ ఛైర్మన్ డాక్టర్ ఐశ్వర్య రెడ్డి ఈ మిషన్లను విరాళంగా ఇచ్చారు. వీటితో పాటు రూ.12 లక్షల విలువైన యంత్రాలు, ట్రాలీలు, పది ఎయిర్ కూలర్ లు, ఆసుపత్రికి వస్తువులను తరలించేందుకు వీలుగా 13 ట్రాలీలులను అందించారు. ఏప్రిల్ 19న ఉదయం నిమ్స్ డైరెక్టర్ బీరప్ప, మెడికల్ సూపరింటెండెంట్ నిమ్మ సత్యనారాయణ , వైద్యులతో కలిసి ఐశ్వర్య రెడ్డి ఈ యంత్రాలను ఆవిష్కరించారు.

# బ్రాహ్మణులు Vs అనురాగ్ కశ్యప్ : వీళ్లిద్దరి మధ్య వివాదం ఏంటీ.. ఎందుకింత చర్చ నడుస్తుంది..?






**హైదరాబాద్ పెన్ పవర్:**సామాజిక సంస్కర్తలు జ్యోతిరావు పూలే,సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర సినిమా 'పూలే'..ఏప్రిల్ 11న విడుదల కానుండగా..సెంట్రల్ ఫిల్మ్ బోర్డు అభ్యంతరం చెప్పడంతో ఏప్రిల్ 25కు వాయిదా పడింది. దీనిపై ఫిల్మ్ మేకర్, నిర్మాత అనురాగ్ కశ్యప్ తీవ్రంగా విమర్శించారు. 'పూలే 'విడుదలను అడ్డుకున్న సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (%జదీఖీజ%) ,బ్రాహ్మణ సమాజంలోని ఒక వర్గంపై అనురాగ్ కశ్యప్ మండిపడ్డారు. విడుదల కాని చిత్రంలోని సన్నివేశాలు వారికి ఎలా అందుబాటులోకి వచ్చిందని కశ్యప్ ప్రశ్నించారు. అనంత్ మహదేవన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో ప్రతీక్ గాంధీ,పత్రలేఖ నటించారు. జీ స్టూడియోస్ బ్యానర్‌పై ప్రణయ్ చోక్షి, జగదీష్ పటేల్, రితేష్ కుదేచా, అనుయా చౌహాన్ కుదేచా, సునీల్ జైన్ ఈ సినిమాను సంయుక్తంగా నిర్మిస్తున్నారు.ఈ చిత్రం మొదట ఏప్రిల్ 11న విడుదల కావాల్సి ఉండగా.. %జదీఖీజ% అభ్యంతరం చెప్పడంతో ఏప్రిల్ 25కి వాయిదా పడింది. ఈ చిత్రం ఏప్రిల్ 11న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించిన తర్వాత ఈ మూవీ విడుదల వాయిదా పడింది. ఈ సినిమా బ్రాహ్మణ సమాజాన్ని తప్పుగా చూపిస్తుందని కులవాదాన్ని ప్రోత్సహిస్తుందని మహారాష్ట్రలోని బ్రాహ్మణ ఫెడరేషన్ తో పాటు పలు బ్రాహ్మణ సంఘాలు ఆరోపించాయి. ఇదే కాకుండా సెన్సార్ బోర్డు కూడా కుల సంబంధిత పదాలను తొలగించాలని సూచించింది.

దేశంలోని మనుషులంతా సమానత్వంతో జీవించాలని వర్ణ, లింగ వివక్షకు వ్యతిరేకంగా దళిత, గిరిజన, బహుజన వర్గాల అభ్యున్నతి, మహిళల హక్కుల కోసం జ్యోతిబా పూలే చేసిన పోరాటం ఆధారంగా ఈ సినిమా నిర్మించారు. %జదీఖీజ% అడ్డుకోవడంతో వాయిదా పడింది. అయితే బ్రాహ్మణులపై అనురాగ్ కశ్యప్ వ్యాఖ్యలు వివాదం రేపాయి. కులతత్వం గురించి తాను చేసిన వ్యాఖ్యల తర్వాత తన కుమార్తె, కుటుంబ సభ్యులు,సహచరులపై అత్యాచార బెదిరింపులు వస్తున్నాయని చెప్పారు. బ్రాహ్మణ సమాజంపై చేసిన వ్యాఖ్యకు సినీ నిర్మాత అనురాగ్ కశ్యప్ సోషల్ మీడియాలో క్షమాపణలు చెప్పారు.'పూలే' సినిమాపై వివాదం చెలరేగిన క్రమంలో బ్రాహ్మణులపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసినందుకు చిత్రనిర్మాత అనురాగ్ కశ్యప్ రాజకీయంగా విమర్శలు వచ్చాయి. అనురాత్ కశ్యప్ వ్యాఖ్యలపై శివసేన (యుబిటి) ఎంపి ప్రియాంక చౌర్వేది ఖండించారు. బ్రాహ్మణులు చేసిన చారిత్రక తప్పిదాల భారం గురించి తనకు తెలుసునని అయితే మొత్తం సమాజానికి వ్యతిరేకంగా అవమానకరమైన, అసహ్యకరమైన పదాలను ఉపయోగించరాదని చౌర్వేది అన్నారు.

# ఉప్పల్ స్టేడియంలోని నార్త్ స్టాండ్‌కు అజారుద్దీన్ పేరు తొలగింపు!

- హెచ్‌సీఏను ఆదేశించిన అంబుడ్స్‌మన్ జస్టిస్ ఈశ్వరయ్య
- లార్డ్స్ క్లబ్ వేసిన పిటిషన్‌పై నేడు విచారణ చేపట్టిన జస్టిస్ ఈశ్వరయ్య
- టిక్కెట్లపై ఇక నుంచి అజారుద్దీన్ పేరు ప్రస్తావన ఉండవద్దని స్పష్టీకరణ



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో నార్త్ స్టాండ్‌కు మాజీ క్రికెటర్, ప్రముఖ రాజకీయ నాయకుడు అజారుద్దీన్ పేరును తొలగించాలని అంబుడ్స్‌మన్ జస్టిస్ ఈశ్వరయ్య హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ)ను ఆదేశించారు. లార్డ్స్ క్రికెట్ క్లబ్ వేసిన పిటిషన్‌పై ఆయన ఈ రోజు విచారణ చేపట్టారు. హెచ్‌సీఏ అధ్యక్షుడిగా అజారుద్దీన్ తన పేరును పెట్టుకోవాలని నిర్ణయించుకొని, ఆ పేరు పెట్టారని, కానీ ఆ నిర్ణయం చెల్లదని అన్నారు. ఈ నిర్ణయంలో విరుద్ధమైన ప్రయోజనాలు ఉన్నాయని జస్టిస్ ఈశ్వరయ్య తీర్పు ఇచ్చారు. ఈ నేపథ్యంలో నార్త్ స్టాండ్‌కు అజారుద్దీన్ పేరును తొలగించాలని హెచ్‌సీఏను ఆదేశించారు. టిక్కెట్లపై కూడా ఇక నుంచి ఆ పేరు ప్రస్తావన ఉండవద్దని తేల్చి చెప్పారు.

# ఈస్టర్.. క్రిస్టియన్ ఫెస్టివల్ స్పెషల్ : ఏసు క్రీస్తు శాంతి సందేశాలు ఇవే..!




**హైదరాబాద్ పెన్ పవర్:**గుడ్ ఫ్రైడే.. శాంతి, ఓర్పు, క్షమలను ఆచరణలో చూపెట్టిన క్రీస్తు శిలువపై రక్తం చిందించిన రోజు. బాధలను సైతం లెక్క చేయక పాపుల కోసం ప్రభువు ప్రాణం వదిలిన రోజు. అందుకే క్రీస్తు మరణాన్ని, బోధనలను గుర్తు చేసుకునే రోజే గుడ్ ఫ్రైడే. ఏసు చనిపోయిన మూడో రోజు బతికి, శిష్యులకు కనిపించాడని బైబిల్ చెప్తుంది. అందువల్లే ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులు శుక్రవారం గుడ్ ఫ్రైడే తరువాత వచ్చే ఆదివారం ఈస్టర్ పండుగలను ఘనంగా జరుపుకుంటారు. గు డ్ ఫ్రైడేను హోలీ ఫ్రైడే, బ్లాక్?ఫ్రైడే, గ్రేట్ ఫ్రైడే అని కూడా పిలుస్తారు. గుడ్ ఫ్రైడే నుంచి ఈస్టర్ వరక ప్రభువు జీవితంలో జరిగిన సంఘటనలు తెలుసుకుంటే చాలు.. వాటిలో ప్రభువు ఇచ్చే సందేశం ఉంది. ఆయన మాటలు, పనుల్లో ప్రస్తుత సమాజానికి అవసరమైన ఎన్నో విషయాలు ఉన్నాయి.

**తగ్గించుకోండి**

పస్కా .... పండుగ ఆచారం ప్రకారం భోజనం పెట్టి వ్యక్తి అతిథుల కాళ్లు కడగాలి. అందుకు –శిష్యుల్లో ఎవరూ ముందుకు రాదు. వాళ్లలో వాళ్లే నేను గొప్ప అంటే నేనే గొప్ప అనే అహంకారంతో మాట్లాడుకుంటుంటారు. గొప్పవాళ్లమనే అహం ప్రదర్శిస్తారు. అప్పుడు క్రీస్తు నీళ్ల పాత్రను తీసుకుని ఒక్కొక్క శిష్యుడి కాళ్లు కడుగుతాడు. వస్త్రంతో తడి తుడుస్తాడు. అప్పుడు శిష్యులతో మనిషిని అహంకారం నాశనం చేస్తుంది. ఎవర్ని వాళ్లు తగ్గించుకోవడమే గొప్ప అని చెప్తాడు. ..నన్ను నేను తగ్గించుకున్నట్లుగానే మిమ్మల్ని మీరు తగ్గించుకోండి' అని సందేశం ఇస్తాడు. ఆ రోజు ప్రభువు ఇచ్చిన సందేశం నేటికి అవసరమే... ధనం, పదవి బలం లాంటి వాటితో నేను గొప్ప నేను ఎక్కువ అని చెప్పుకునే వాళ్లకు ఇలాంటి మాటలు గొడ్డలిపెట్టు లాంటివి. అందరికంటే తక్కువ స్థాయిలో ఉంటూ, తోటివాళ్లకు సాయం చేయడంలోనే మనిషి జీవితానికి సార్థకత అని క్రీస్తు చెప్పడమే కాదు. ఆదరించి చూపాడు అనడానికి ఈ సంఘటన ఒక ఉదాహరణ అని బైబిల్ ద్వారా తెలుస్తుంది..

**ఏడు మాటలు**

'క్రీస్తు తన బోధనలతో ప్రజల్ని పక్కదోవ పట్టిస్తున్నాడు. తనను దేవుని ప్రతినిధిగా ప్రచారం చేసుకుంటున్నాడు. పన్నులు చెల్లించకుండా ప్రజల్లో విప్లవం తెస్తున్నాడు ... అని ఆనాటి మత ప్రవక్తలు ఆరోపణలు చేశారు. రోమన్ చక్రవర్తి మత ప్రవక్తలకే ఆయనను శిక్షించే అధికారం ఇవ్వడంతో ఆయనను శిలువ వేయాలని నిర్ణయించారు. తలపై ముళ్ల కిరీటం పెట్టి, చెక్కతో చేసిన శిలువను భుజాలపై పెట్టి, కొరడాలతో కొడుతూ కొంతదూరం నడిపిస్తారు. చేతులను శిలువకు బంధించి మేకులు కొడతారు. క్రీస్తు మరణిస్తూ ఏడు మాటలు చెప్తారు. అవి ప్రపంచానికిచ్చిన సందేశం లాంటివి.

తండ్రి... వీరేమి చేయుచున్నారో వీరెరుగరు: కనుక వీరిని క్షమించుము. తనకు మరణ శిక్ష విధించిన వాళ్లను కొరడాలతో కొట్టిన వాళ్లను ముళ్లకిరీటం పెట్టిన వాళ్లను కూడా క్షమించమని ప్రభువు ప్రార్థన చేశాడు. ఈ మాట ఆయనలోని క్షమా గుణాన్ని తెలియజేస్తుంది. అంటే ప్రతి ఒక్కరికీ చెడుచేసిన వాళ్లను క్షమించే స్వభావం ఉందాలని ఈ మాట ద్వారా తెలియజేశాడు.

నేడు నీవు నాతో కూడా పరలోకంలో ఉందువు : అంటే పాపాలు చేసిన వాళ్లను శిక్షించడం కంటే పాపాల నుంచి విముక్తి కలిగించడమే ముఖ్యమని దీని వెనుకున్న భావం. దేవుని రాజ్యంలో వాళ్లకూ స్థానం కల్పిస్తానని చెప్పడం ఆయనలోని ఔదార్యానికి చిహ్నం. ఈ గుణం నేటి సమాజానికి చాలా అవసరం

అమ్మా ఇదిగో నీ కుమారుడు. .యోహాను. ఇదిగో నీ తల్లి : ఈ మాట ప్రభువు తన చివరి క్షణాల్లో బంధువులను గుర్తుచేసుకోవడంలా కనిపిస్తుంది. ఎప్పటికీ బంధుత్వాలు అనుబంధాలు మర్చిపోకూడదని ఆయన చేసిన హెచ్చరికలాంటిది ఇది.

నా దేవా నన్నేల చేయి విడిచితివి: ఈ మాట ప్రభువుకున్న లౌకిక సుఖాలమీద.. విరక్తిని తెలియజేస్తుంది. ఎన్ని ఉన్నా, ఎంత సంపాదించినా చివరకు అవన్నీ వెంటరావని, అన్నింటిని విడిచి వెళ్లాల్సి వస్తుందని దీని అర్థం.

**దప్పిక గొనుచున్నాను :** క్రీస్తు వెదుకులాట ఇక ముగియలేదని, అందుకే మళ్లీ తిరిగి వస్తామని చెప్పడమే ఈ మాట వెనుకున్న భావన

**సమాప్తమైనది:** అంటే శిలువపై తన అంతిమ ఘడియలు సమీపిస్తున్నాయని తెలియజేయడం. అంటే ఎవరి జీవితం అయినా మరణంతో ముగుస్తుందన్నమాట.

తండ్రి నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాను: లోకాన్ని రక్షించడానికి, ప్రజలను పాపాల నుంచి విముక్తి కలిగించడానికి వచ్చిన క్రీస్తు తన బాధ్యతను విజయవంతంగా ముగించాను. ఇక తిరిగి వస్తున్నానని తన తండ్రికి చెప్పడం ఈ మాటలోని ఉద్దేశం . ఈ భూమ్మీదకు వచ్చిన ప్రతి ఒక్కరు తమ బాధ్యతలను నీతి... నిజాయితీతో నిర్వహించాలని చెప్తుంది ఈ మాట.

**లాస్ట్ సప్పర్**

క్రీస్తు చనిపోయే ముందురోజు రాత్రి శిష్యులతో కలిసి 'పస్కా' పండుగ సందర్భంగా భోజనం చేస్తాడు. దీనినే లాస్ట్ సప్పర్ అంటారు. క్రీస్తు భోజనం చేస్తూ శిష్యులతో ఇది.నా చివరి విందు" అని చెప్తాడు. రొట్టెను చేతిలోకి తీసుకుని దేవుడికి కృతజ్ఞతలు చెప్పి, వాళ్లకు పంచి పెడ్తూ 'ఇది మీకోసం నేను అర్పించబోతున్న నా శరీరాన్ని సూచిస్తోంది. నన్ను గుర్తు చేసుకోవడానికి దీన్ని చేస్తూ ఉండండి' అని చెప్తాడు. అలాగే ద్రాక్షరసం ఉన్న గిన్నెను తీసుకుని 'మీకోసం నేను చిందించబోతున్న నా రక్తం ఆధారంగా కొత్త ఒప్పందాన్ని సూచిస్తోంది' అని అంటాడు.

**గుడ్ ఫ్రైడే టు ఈస్టర్**

ప్రభువు శిలువపై మరణించిన తర్వాత సరిగ్గా మూడోరోజు శిష్యులను, అనుచరులకు దర్శనమిచ్చాడని బైబిల్ చెప్తోంది. దీనిని పునరుత్థానం అంటారు. అంటే తిరిగి జన్మించడంప్రతి ఒక్కరు తమలో ఉన్న మంచి చెడు గుణాలను వదిలించుకొని..

మళ్లీ తిరిగి జన్మించాలన్నది దీనిలోని అర్థం. చీకటి నుంచి వెలుగులోకి రావాలంటే శిలువపై ప్రభువు అనుభవించినంత బాధ పడక తప్పదు అనడానికి గుడ్ ఫ్రైడే నుంచి ఈస్టర్ వరకు ఉన్న ప్రస్థానం ఒక ఉదాహరణ. ప్రేమ, క్షమ శాంతి, త్యాగం, సేవ లాంటి మంచి గుణాలు అలవర్చుకోవాలి. అవే ఈ రెండు పండుగలు ఇచ్చే సందేశం. అందుకే క్రీస్తు నేనే మార్గం. నేనే సత్యం, నేనే జీవం అని చెప్పాడు. అంటేప్రక ఒక్కరూ ఆయన ఆచరించి చూపిన వాటిని ఆదర్శంగా తీసుకోవాలని ఈ పండుగలు సూచిస్తున్నాయి.

# యాత్రికులే లక్ష్యంగా ఆన్‌లైన్ మోసాలు.. ఇలా చేస్తే ఫ్రాడ్‌స్టర్లకు చిక్కినట్టే: హోంశాఖ అలెర్ట్




**హైదరాబాద్ పెన్ పవర్**దేశవ్యాప్తంగా మతపరమైన యాత్రికులు ,పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న ఆన్‌లైన్ బుకింగ్ మోసాల గురించి హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ శనివారం (ఏప్రిల్ 19) ప్రజలకు హెచ్చరిక జారీ చేసింది.ఆన్ లైన్ పేమెంట్లు చేసేముందు ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలిని సూచించింది. పేమెంట్ చేసే ముందు ఉపయోగించే వెబ్ సైట్లను ఒకసారి చెక్ చేసుకోవాలని తెలిపింది. గూగుల్, ఫేస్ బుక్, వాట్సాప్ లలోని వచ్చిన లింకులపై క్లిక్ చేసేటప్పుడు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది.

అధికారిక ప్రభుత్వ పోర్టల్స్ లేదా నమ్మకమైన ట్రావెల్ ఏజెన్సీల ద్వారా మాత్రమే బుకింగ్‌లను చేసుకోవాలని హోంమంత్రిత్వ శాఖ కోరింది. ఏదైనా మోసం జరిగితే పౌరులు వెంటనే నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ www.cybercrime.gov.in లేదా హెల్ప్‌లైన్ నంబర్ 1930 కు కాల్ చేయడం ద్వారా జరిగిన మోసాలను వెంటనే తెలపాలని కోరింది.

కేదార్‌నాథ్‌కు హెలికాప్టర్ బుకింగ్‌లను అధికారిక పోర్టల్ www.heliyatra.irctc.co.in ద్వారా మాత్రమే చేయవచ్చు. సోమనాథ్ ట్రస్ట్‌కు గెస్ట్ హౌస్ బుకింగ్‌లను ట్రస్ట్ అధికారిక వెబ్‌సైట్ ద్వారా చేయవచ్చని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

నకిలీ వెబ్‌సైట్‌లు, మోసపూరిత సోషల్ మీడియా పేజీలు, ఫేస్‌బుక్ పోస్ట్‌లు,గూగుల్ వంటి సెర్చ్ ఇంజన్‌లలో పేమెంట్స్ ప్రకటనల ద్వారా ఈ మోసాలు జరుగుతున్నాయని పేర్కొంది. ఈ మోసాలలో ప్రొఫెషనల్‌గా కనిపించే నకిలీ వెబ్‌సైట్‌లు,సోషల్ మీడియా ప్రొఫైల్‌లు,కేదార్‌నాథ్, చార్ ధామ్‌లకు హెలికాప్టర్ బుకింగ్ వంటి సేవలను అందించే నకిలీ

వాట్సాప్ ఖాతాలను సృష్టించడం జరుగుతుంది జాగ్రత్తగా ఉండాలని తెలిపింది.

ఇటువంటి మోసాలను అరికట్టడానికి ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ అన్ని చర్యలు చేపట్టింది. ఆన్ లైన్ మోసాలను ముందే గుర్తించేందుకు గూగుల్, వాట్సాప్, ఫేస్‌బుక్ వంటి ఐటీ మధ్యవర్తులతో స్కామ్ సంకేతాలను క్రమం తప్పకుండా షేర్ చేస్తుందని తెలిపింది. కేంద్రం సైబర్ క్రైమ్ హాట్‌స్పాట్‌లను గుర్తించి సంబంధిత రాష్ట్రాలు,కేంద్రపాలిత ప్రాంతాలను కూడా అప్రమత్తం చేస్తుందన్నారు.

ప్రజలను రక్షించడానికి నకిలీ వెబ్‌సైట్‌లు, ప్రకటనలు ,నకిలీ సోషల్ మీడియా ఖాతాలను ఎప్పటికప్పుడు తొలగిస్తుంది. అటువంటి మోసాలను సులభంగా గుర్తించేందుకు వీలుగా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో అనుమానితులను తనిఖీ చేసే, నివేదించే ఫీచర్ అభివృద్ధి చేయబడిందని హోంమంత్రిత్వ శాఖ తెలిపింది.

## పుట్టపాక ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన

-భారీగా పాల్గొన్న గ్రామ ప్రజలు

**హైదరాబాద్ పెన్ పవర్:** గ్రామీణ ప్రాంతాలలోని నిరుపేద ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో శ్రీపాద ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య క్యాంపులను నిర్వహిస్తున్నారని పుట్టపాక మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ బీసీసెల్ మండల అధ్యక్షుడు ఆయిలి శ్రీనివాస్ అన్నారు. శనివారం మంథని మండలం పుట్టపాక గ్రామంలో శ్రీ పాద ట్రస్టు ఆధ్వర్యంలో శ్రీ వైద్య ఫౌండేషన్, సన్ రైస్ హాస్పిటల్ సహకారం తో ఉచిత మెగా వైద్య శిబిరాన్నినిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సన్ రైజ్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత గుండె వైద్య సేవలను, ఈసీజీ, బీపీ పరీక్షలు, మధుమేహ పరీక్షలు, ఆర్ బి ఎస్ రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. మంథని పటేల్ ఐకేర్ వ్యవస్థాపకుడు బుద్ధార్థి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో కంటి చూపు సరిగ్గా లేక బాధపడుతున్న వారికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో సాయంత్రం వరకు ప్రజలు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకోగా ప్రజల నుండి భారీ స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, వైద్యులు డాక్టర్ సాయి కిరణ్ పటేల్, డాక్టర్ సురేష్, కార్డియాలజిస్ట్ డాక్టర్ కిరణ్, క్యాంప్ మేనేజర్ కొత్తూరురాజేందర్, కోఆర్డినేటర్ క్యాతం సతీష్, మార్కెటింగ్ అసిస్టెంట్ మేనేజర్ బాలు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ తిరుపతి, గ్రామశాఖ అధ్యక్షులు చాట్లపెల్లి సంతోష్ , ఉపాధ్యక్షుడు ఎల్ల శ్రావణ్, కాంగ్రెస్ నాయకులు సవాయ్ గణేశ్,
కాల్వల రాజేశం, మరిశెట్టి కుమార్, శీలం ప్రభాకర్ లతో పాటు ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేనేత, హస్తకళల అభివృద్ధికి సలహాదారుగా బాధ్యతలు స్వీకరించిన సుచిత్ర ఎల్ల

**హైదరాబాద్ పెన్ పవర్:**పద్మభూషణ్ అవార్డు గ్రహీత, భారత్ బయోటెక్ సహ వ్యవస్థాపకురాలు సుచిత్ర ఎల్ల చేనేత, హస్తకళల అభివృద్ధికి సలహాదారుగా శు క్రవారం విజయవాడలోని ఆప్కో భవన్‌లో అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సుచిత్రా ను రెండు సంవత్సరాల కాలపరిమితితో క్యాబినెట్ హోదా లో నియమించింది. ఈ పదవిలో ఆమె రాష్ట్రంలోని చేనేత, హస్తకళా రంగాల బలోపేతానికి వ్యూహాత్మక మార్గదర్శకత్వం అందించనున్నారు. పాలసీ మార్పులపై సలహా, సుస్థిర అభివృద్ధి, మార్కెట్ ప్రాప్యత పెంపు, డిజిటల్ వేదికలు, జియోగ్రాఫికల్ ఇండికేషన్ గుర్తింపుల ప్రోత్సాహం వంటి అంశాలపై ఆమె దృష్టి కేంద్రీకరిస్తారు. ఈ కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖా రాణి పాల్గొని, సుచిత్ర ఎల్లకు శాఖ పురోగతి గురించి వివరించారు. పారిశ్రామికత రంగం లో ఆమెకు ఉన్న అనుభవం, నాయకత్వం చేనేత రంగానికి మంచి ప్రోత్సాహాన్ని అందిస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం రంగాల వారీగా లక్ష్యబద్ధమైన అభివృద్ధికి నిపుణులను సలహాదారులుగా నియమించేందుకు చేపట్టిన విస్తృత ప్రణాళికలో భాగంగా సుచిత్ర ఎల్ల నియామకం జరిగింది. కార్యక్రమంలో ఆప్కో అధికారులు నాగేశ్వర రావు, కన్న బాబు, రాజా రావు తదితరులు పాల్గొన్నారు

# మన తెలంగాణ ఊటీ... ఎండాకాలంలో చూసొద్దామా..

**హైదరాబాద్ పెన్ పవర్** వీకెండ్‌కు ఎక్కడికెళ్లాలని ఆలోచిస్తున్నారా? వేసవి కదా ఏదైనా చల్లని ప్లేస్? కు వెళ్తే బాగుంటుంది. చల్లని ప్రదేశాలనగానే ఊటీ, కొడైకెనాల్, మున్నార్ అంటుంటారు చాలామంది. కానీ అంత దూరం వెళ్లకుండా మన తెలంగాణలోనే ఇంకో ఊటీ ఉంది తెలుసా? అదే మెదక్ జిల్లాలోని గొట్టంగుట్ట. దీన్ని తెలంగాణ ఊటీ అని కూడా అంటారు.



హైదరాబాద్ నుంచి కేవలం 130 కిలోమీటర్ల దూరం ఉండే గొట్టంగుట్ట గురించి చాలామందికి తెలియదు. వేసవిలో చల్లని ఆహ్లాదకరమైన ప్రదేశానికి వెళ్లాలనుకునే వాళ్లు అక్కడికి వెళ్తే చాలు అన్నీ మర్చిపోయి.. ప్రకృతి ఒడిలో సేదతీరడం ఖాయం. ఇక్కడ ఎటు చూసినా పచ్చని అందాలే కనిపిస్తాయి. మనసును కట్టిపడేసే ప్రకృతి సోయగాలు కనువిందు చేస్తాయి. చుట్టూ పచ్చని మైదానాలు, కొండలు, ఆ కొండలపై నుంచి జాలువారే జలపాతాలు ఇలాంటివెన్నో మనసును ఆహ్లాదపరుస్తాయి. అడవి మధ్యలో నుంచి సాగే ప్రయాణం అడుగడుగునా మధురానుభూతుల్ని మిగులుస్తుంది.

**అటవీ అందాలు**

గొట్టంగుట్ట కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల సరిహద్దులో ఉంటుంది. ఈ ప్రదేశం ప్రకృతి సోయగాలకు నిలయం. గొట్టంగుట్ట చేరుకోవడానికి అడవుల నుంచి ప్రయాణించాలి. జర్నీలో భాగంగా... జహీరాబాద్ నుంచి 20 కిలోమీటర్ల దూరం ప్రయాణించగానే అద్భుతమైన అందాలు ఆహ్వానం పలుకుతాయి. ఎటుచూసినా ప్రకృతి రమణీయత తప్ప మరో ప్రపంచం కనిపించదు. చుట్టూ పచ్చటి మైదానాలు, చెట్లు వాటి మధ్యలో మట్టిరోడ్డు జర్నీ, ఇదో చిన్నపాటి సాహసయాత్రలా ఉంటుంది. సువిశాలమైన అటవీ ప్రాంతం.... కొండల మధ్యలో నుంచి ప్రవహించే పెద్ద వాగు, చిన్న చిన్న జలపాతాలు, ఒక్కసారి వెళ్తే ఆ జర్నీని ఎప్పటికీ మర్చిపోలేం.

**ఆధ్యాత్మికం కూడా..**

ఇది పర్యాటకంతో పాటు ఆధ్యాత్మికంగాను ప్రసిద్ధి. ఇక్కడ కొన్ని పురాతనమైన దేవాలయాలు పర్యాటకులకు కనువిందు చేస్తాయి. మార్గమధ్యంలో చించోలి అభయారణ్యంతో పాటు చిన్న చిన్న దేవాలయాలు, శివాలయం, విఘ్నేశ్వరాలయం, భవాని మాత గుడి కనిపిస్తాయి. అలా అన్నీ దాటుకుంటూ ముందుకెళ్తే.. వంపులు తిరుగుతూ పరవళ్లు తొక్కే నదీ జలాలు దర్శనమిస్తాయి. ఆప్రకృతి దృశ్యాలు ఊటీ, కొడైకెనాలు ఏమాత్రం తీసిపోవు. ఇక్కడ ఉన్న శ్రీ గురు గంగాధర బక్క ప్రభు దేవస్థానంలో ప్రతి శ్రావణమాసం ప్రత్యేక పూజలు, జాతర నిర్వహిస్తారు. తెలంగాణ నుంచే కాదు ఏపీ, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి కూడా పర్యాటకులు పెద్దసంఖ్యలో ఇక్కడకు వస్తుంటారు. పెద్ద అడవి. ...అడవిలో దేవాలయాలు ఉండడంతో దీన్ని 'రెండో శ్రీశైలం' గా అక్కడి వాళ్లు పిలుచుకుంటారు.

**సహజ అందాలు**

అక్కడి నుంచి ఓ పది కిలోమీటర్లు ప్రయాణిస్తే.. మల్కాపూర్ జలపాతం. ఉంటుంది. గొట్టంగుట్ట వచ్చిన వాళ్లు ఇక్కడికి కూడా తప్పక వస్తారు. ఈ జలపాతం చూపరులను ఇట్టే ఆకట్టుకుంటుంది. ఈ ప్రాంతంలో కూడా లోతైన లోయలు, ఎత్తైన కొండలు, వాటి మధ్యలో కొండల నుంచి జలజలా పారే సెలయేరు పర్యాటకులను మంత్రముగ్ధులను చేస్తుంది. ప్రతి శని, ఆదివారాలు పర్యాటకులు పెద్దసంఖ్యలో ఇక్కడికి వస్తుంటారు. ఇక్కడికి దగ్గర్లో చంద్రగిరి డ్యామ్ కూడా ఉంది. వీకెండ్ ట్రిప్ కు దగ్గర్లో ఎక్కడికైనా వెళ్లాలంటే గొట్టంగుట్ట బెస్ట్ డెస్టినేషన్. రెండు, మూడు రోజుల్లో వెళ్లి తిరిగి రావొచ్చు. రోజూ బిజీ లైఫ్ లో ఒత్తిడిగా ఫీలయ్యేవాళ్లు ఇక్కడకు ఒక్కసారి వెళితే చాలు తమను మరచిపోతారు. అద్భుతమైన అనుభూతులు సొంతం చేసుకుంటారు. ఇక్కడి ప్రాంతంలో సినిమా షూటింగులు కూడా జరుగుతుంటాయి. ఇది కర్ణాటక తెలంగాణ సరిహద్దు కావడంతో అక్కడి ప్రజల భాష, లైఫ్ స్టైల్ డిఫరెంట్ గా ఉంటాయి. ఇది టూరిస్ట్ స్పాట్? గా అంతగా ప్రాచుర్యం పొందకపోయినా... నేచురల్ బ్యూటీకి మాత్రం పెట్టింది పేరు.

**హైదరాబాద్? నుంచి ఎలా వెళ్లాలి?**

గొట్టంగుట్ట వెళ్లాలనుకునే వాళ్లు ముందు జహీరాబాద్ వెళ్లాలి. జహీరాబాద్ నుంచి గొట్టంగుట్ట 30 కి.మీ ఉంటుంది. హైదరాబాద్ నుంచి అయితే 130 కి.మీ. ఉంటుంది. కానీ గొట్టంగుట్టలో ఉండటానికి వసతి సౌకర్యం లేదు. దగ్గర్లోని జహీరాబాద్ లో బస చేయాలి. అక్కడి నుంచి గొట్టంగుట్ట వెళ్లి ఒక్కరోజులోనే రిటన్? కావొచ్చు..


# ఈ నెల 25న ఖగోళంలో ఆవిష్కృతం కానున్న మహాద్భుతం

శుక్రుడు, శని, నెలవంక అతి సమీపంలోకి రానుండటంతో ఏర్పడనున్న 'స్మైలీ ఫేస్'
ఈ మేరకు సైన్స్ వెబ్‌సైట్ 'లైవ్‌సైన్స్' వెల్లడి
ఈ అద్భుత దృశ్యాన్ని ప్రపంచంలో ఎక్కడినుంచైనా వీక్షించే అవకాశం




**హైదరాబాద్ పెన్ పవర్**ఈ నెల 25న గగనతలంలో ఓ అందమైన, మహా అద్భుతం ఆవిష్కృతం కానుంది. సౌరకుటుంబంలోని రెండు గ్రహాలు, నెలవంక (చంద్రుడు) సమీపంలోకి రానుండటంతో గగనతలంలో 'స్మైలీ ఫేస్' ఏర్పడనుంది. ఈ మేరకు సైన్స్ వెబ్‌సైట్ 'లైవ్‌సైన్స్' వెల్లడించింది. ఏప్రిల్ 25న తెల్లవారుజామునకు ముందు శు క్రుడు, శని... చందమామ (నెలవంక)కు అతి సమీపంలోకి రానున్నాయి. ఒక దగ్గరే కనిపించనున్న ఆ మూడు... 'స్మైలీ ఫేస్' ఆకృతిని ప్రతిబింబించనున్నాయి. సూర్యోదయానికి ముందు అతి తక్కువ సమయం మాత్రమే కనిపిం చనున్న ఈ అద్భుత దృశ్యాన్ని ప్రపంచంలో ఎక్కడినుంచైనా వీక్షించేందుకు అవకాశం ఉంది. రెండు గ్రహాలు నయ నాలుగా, నెలవంక చిరునవ్వు తో ఉన్న పెదాలుగా కనిపిం చనుంది. ఈ వివరాలను అమెరికా అంతరిక్ష సంస్థ నాసా సోలార్ సిస్టమ్ అంబాసిడర్ బ్రెండా కల్‌బర్ట్సన్ వెల్లడించారు. శుక్రుడు, శని ప్రకాశవంతంగా ఉండడంతో వాటిని మామూలుగా వీక్షించవచ్చు. అయితే, స్మైల్ ఇమేజ్‌ను చూసేందుకు మాత్రం స్టార్‌గేజింగ్ బైనాక్యులర్, టెలిస్కోప్ అవసరం కానున్నాయి.

# పెళ్లి విషయంలో కమలహాసన్ ఆసక్తికర కామెంట్స్.. రాముడిబాటలో కాదు..దశరథుడి బాటలో వెళ్లా




**హైదరాబాద్ పెన్ పవర్:**ప్రముఖ నటుడు కమల్ హాసన్, త్రిష, శింబు నటించిన థగ్ లైఫ్ సినిమా ప్రమోషన్ కార్యక్రమంలో ఓ ఆసక్తికర సన్నివేశం చోటు చేసుకుంది. ప్రమోషన్?లో పాల్గొన్న కమల్ హాసన్, త్రిష, శింబులను పెళ్లిపై మీ అభిప్రాయం యాంకర్ అడగ్గా కమల్ హాసన్ తన రెండు పెళ్లిళ్ల గురించి సంచలన విషయాలను బయటపెట్టారు. మొదట త్రిషను యాంకర్ పెళ్లిపై మీ అభిప్రాయం చెప్పండి అడగ్గా..“ పెళ్లిపై నాకు పెద్దగా నమ్మకం లేదు.. పెళ్లి చేసుకున్న పర్వాలేదు.. చేసుకోకున్నా పర్వాలేదు అని సమాధానం చెప్పింది. అయితే ఇదే క్వశ్చన్ ను కమల్ హాసన్ ను అడిగితే.. ఆయన పదేళ్ల క్రితం ఎంపీ జాన్ బ్రిటాస్ తో జరిగిన ఓ సంఘటనను వివరించారు. తమిళ్?లో మాట్లాడిన కమల్ వ్యాఖ్యలను వారి మాటల్లోనే చూద్దాం..“ఇది 15 ఏళ్ల క్రితం మాట.ఎంపీ బ్రిట్టాస్ నాకు మంచి స్నేహితుడు. ఆయన నన్ను కొంతమంది కాలేజీ విద్యార్థుల ముందు ఇదే క్వశ్చన్ అడిగారు.బ్రాహ్మణ కుటుంబంలో పుట్టావు..రెండుసార్లు ఎందుకు పెళ్లి చేసుకున్నావు అని అడిగారు. నేను ఇలా అన్నాను..మంచి కుటుంబం, బ్రాహ్మణ కుటుంబం నుంచి రావడానికి వివాహానికి సంబంధం ఏంటని అడిగాను అన్నారు. తర్వాత బ్రిట్టాస్ అంతటితో వదలకుండా “మీరు రాముడిని పూజిస్తారు. ఆయన జీవించిన విధంగా జీవిస్తారు కదా ”అని అన్నారు. దానికి నేను ఇలా చెప్పాను.“మొదట నేను దేవుడిని ప్రార్థించను.. నేను రాముడి మార్గాన్ని అనుసరించను..బహుశా నేను అతడి తండ్రి దశరథుడి మార్గాన్ని అనుసరించి ఉండొచ్చు అని సమాధానం చెప్పాను అన్నారు.

**కమల్ హాసన్ పెళ్లిళ్ల చరిత్ర..**

కమల్ హాసన్ 1978లో మొదట నర్తకి వాణి గణపతిని వివాహం చేసుకున్నారు. 1975లో ఈమె కమల్ తో మెల్నాట్లు మరుమగల్ సినిమాలో నటించారు. దాదాపు పదేళ్ల తర్వాత విడాకులు తీసుకున్నారు. ఆ తర్వాత నటి సారికతో డేటింగ్ చేశారు. 1986లో మొదటి సంతానం శృతిహాసన్ పుట్టాక 1988లో పెళ్లి చేసుకున్నారు. తర్వాత 1991లో వారికి కుమార్తె అక్షర హాసన్ జన్మించారు. సరిగ్గా పదేళ్ల తర్వాత కమల్ హాసన్, సారికలు విడిపోయారు. ఆ తర్వాత కమల్ 2005నుంచి 2016వరకు నటి గౌతమితో డేటింగ్ చేశారు. కమల్ హాసన్ మొదటినుంచి అనేక ఇంటర్వ్యూలో తాను పెళ్లికి తగినవాడిని కాదని చెబుతూ వస్తున్నారు.

ఇక ఇటీవలకాలంలో కమల్ హాసన్ సినిమా కెరీర్ గురించి మాట్లాడితే..శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఇండియన్ 2 సినిమాలో చివరిసారిగా కనిపించిన కమల్..త్వరలోనే ఆ సినిమా సీక్వెల్ ఇండియన్ 3 లో నటించనున్నాడు. అతని తదుపరి చిత్రం థగ్ లైఫ్ జూన్ 5న థియేటర్లలో విడుదల కానుంది.

# రేవంత్ రెడ్డి నాకే ఓటు వేస్తారు అవసరమైతే కలిసి పనిచేస్తాం: కేఏ పాల్



**హైదరాబాద్ పెన్ పవర్:**సీఎం రేవంత్ రెడ్డి తనకే ఓటు వేస్తారని.. అవసరమైతే కలిసి పని చేస్తామని సంచలన వ్యాఖ్యలు చేశారు ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరులో ఓ కార్యక్రమానికి హాజరైన కేఏ పాల్ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ దేశాలలో యుద్దాలను ఆపే శాంతి దూతగా పనిచేశానని అన్నారు. అన్ని కులాలను,మతాలను గౌరవించటం నేర్చుకోవాలని.. రాముడు కరోనా ప్రియుడని కత్తి మహేశ్ దూషించటాన్ని ఖండించానని అన్నారు.ప్రవీణ్ పగడాలను తాగుబోతుగా చిత్రీకరించటం ఘోరమని అన్నారు కేఏ పాల్.197 దేశాల ప్రధానులు తనను ప్రధానిగా కోరుకుంటున్నారని.. 25 వేల మంది క్రిస్టియన్లు 15 వేలమంది ముస్లీంలు, 12 వేల మంది హిందువులకు వేల కోట్ల రూపాయలు ఫించన్లు అందించామని అన్నారు.18 పార్టీల సహకారం తనకు ఉందని.. 38 మంది బీజేపీ ఎంపీలు తనను ప్రధానమంత్రి కావాలని కోరుకుంటున్నారని అన్నారు కేఏ పాల్. ప్రపంచ దేశాలలోని డిక్టేటర్లు కూడా తన అనుచరులే అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు కేఏ పాల్.

# భూ భారతితో రైతు భూములకు పూర్తి భరోసా




**కరీంనగర్: పెన్ పవర్:** రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూభారతి చట్టమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి చట్టం భూమి హక్కుల రికార్డు చట్టం-2025 పై శనివారంహుజురాబాద్ లోని ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూముల పై భరోసాకల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా లభించునుందని అన్నారు. రాష్ట్రంలోని 4 మండలాల్లో పైలెట్ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని, తదుపరి భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు.ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరం ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమేవెళ్లాల్సి వచ్చేదని అన్నారు. భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వుల పై ఏవైనా అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టాలు ప్రకారం అప్పిలు చేసుకునే అవకాశం కూడా ఉందని అన్నారు. గతంలో తహసిల్దారు పరిష్కరించే చిన్న చిన్న సమస్యలు కూడా కలెక్టర్ దగ్గరికి వచ్చేవని, వేల సంఖ్యలో దరఖాస్తులు రావడం వల్ల పరిష్కరించడంలో జాప్యం జరిగేదని తెలిపారు. భూభారతి ద్వారా కింది స్థాయికి అధికారులకుకూడా బాధ్యతలు అప్పగించారని దీనివల్ల భూమికి సంబంధించిన చిన్న సమస్యలు మండల స్థాయిలోని సత్వరం పరిష్కారం అవుతాయని తెలిపారు. ధరణిలో భూ సమస్యలపై దరఖాస్తు చేసుకునేందుకు 33 మాడ్యూల్స్ పొందుపరచాలని, దీనివల్ల ఏ సమస్యకు ఏ మాడ్యూల్ లో దరఖాస్తు చేయాలో అర్థం కాకుండా ఉండేదని అన్నారు. భూభారతిలో 4 మాడ్యూల్స్ మాత్రమే ఉండి సులభమైన దరఖాస్తు ప్రక్రియ ఉంటుందని తెలిపారు.ధరణిలో సవరణకు, సమస్యల పరిష్కారానికి, కింది స్థాయి అధికారులకు ఎటువంటి అధికారాలు లేనందున వేల సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్ ఉండేవని, ఆరు నెలల క్రితం అధికారాలు విభజించడం ద్వారా సమస్యలు త్వరగా పరిష్కారం అవుతున్నాయని అన్నారు.భూములకు సంబంధించిన అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం దొరికిందని, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణిలో ఇలాంటి ఆకాశము లేదని తెలిపారు. భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. ఎంతోమంది మేధావులు, అధికారులు భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. హుజురాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి రమేష్ మాట్లాడుతూ భూభారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే భూభారతిలో మూడంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, తహసీల్దార్ కనకయ్య, రెవిన్యూ, వ్యవసాయ, పంచాయతీ అధికారులు రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం క్షేత్ర స్థాయి అమలుకు అధికారులు సన్నద్ధం కావాలి

- కోమిరెడ్డి కరంచంద్ టిపిసిసి సీనియర్ నాయకులు

హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూభారతి చట్టం క్షేత్ర స్థాయి అమలుకు అధికారులు సన్నద్ధం కావాలని టిపిసిసి సీనియర్ నాయకులు కోమిరెడ్డి కరంచంద్ పిలుపునిచ్చారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ ప్రజలకు, రైతులకు శాపంగా పరిణమించిందని, అప్పటి ప్రభుత్వ లోప భూయిష్టమైన విధానాలతో రైతులు కొత్త పాసుబుక్కులు పొందలేక పోతున్నారని, పాసుబుక్కులు ఉన్న రైతులు రిజిస్ట్రేషన్లకు నోచుకోలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కొమిరెడ్డి కరంచంద్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన శనివారం చరవాణి ద్వారా మెట్పల్లిలోని స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతితో కొత్త శకం మొదలైందని, సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో తెలంగాణ యావత్ రైతాంగానికి ప్రధాన సమస్యగా మారిన ధరణి పోర్టల్ ను రద్దుచేసి, భూభారతి చట్టం అమల్లోకి తేవడం పై హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డికి, ఇందుకు కృషి చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భూభారతి చట్టం అమలుపై జిల్లా అధికార యంత్రాంగం, స్థానిక సంబంధిత అధికారుల తో రివ్యూ కార్యక్రమాలు నిర్వహిస్తూ, అవగాహన పెంచాలని, అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని మండల కేంద్రాలలో స్థానిక ప్రజా ప్రతినిధులు రైతులు, ప్రజలతో కలసి సంయుక్తంగా వీలైనన్ని సమీకృత సమావేశాలు నిర్వహించడం ద్వారా ప్రజల్లో విస్తృతంగా ప్రచారం కల్పించాలని కోరారు. భూభారతి చట్టంపై సంబంధిత రెవెన్యూ అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉన్నప్పుడే ఆయా చట్టం యొక్క గెజిట్ రూల్స్ ను ప్రజలకు వివరించడానికి ఆస్కారం ఉంటుందని పేర్కొన్నారు.

## ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణను అభివృద్ధి చేసుకుందా

**సిఎం రేవంత్ రెడ్డి పిలుపు**

**హైదరాబాద్ పెన్ పవర్:** జపాన్ తెలుగు సమాఖ్య కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగంలో సాధించాల్సిన ప్రగతి సాధించామని అన్నారు. రాష్ట్రంలో డ్రై పోర్ట్ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. టోక్యోలో అభివృద్ధి చేసిన రివర్ ఫ్రంట్‌ని పరిశీలించామని అన్న రేవంత్ మూసీ ప్రక్షాళనకు కొంతమంది అడ్డుపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీని చూసి మనం గుణపాఠం నేర్చుకోవాల్సిన అవసరం లేదా? అని ప్రశ్నించారు.మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకమని సిఎం పేర్కొన్నారు. తెలంగాణకు పెట్టుబడులు రావాలి.. పరిశ్రమలు పెరగాలి అని అన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంచాలనేదే ప్రభుత్వ ఉద్దేశం అని తెలిపారు. 'తెలంగాణ అభివృద్ధిలో అందరి సహకారం అవసరమని అన్నారు. సొంత ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడంలో ఉన్న ఆనందం మీకు తెలుసు' అని జపాన్‌లో స్థిరపడ్డ తెలుగువారిని ఉద్దేశించి సిఎం ప్రసంగించారు.

## మంత్రులు జూపల్లి, పొంగులేటి , ఎంపి మల్లు రవిలకు తృటిలో తప్పిన పెను ప్రమాదం

**హైదరాబాద్ పెన్ పవర్:** మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపి మల్లు రవిలకు తృటిలో పెను ప్రమాదం తప్పింది. నాగర్‌కర్నూల్ జిల్లాలో మంత్రులు, ఎంపి భూభారతి సదస్సులో పాల్గొనేందుకు వచ్చారు. ఆ సమయంలో వారు ప్రయాణిస్తున్న హెలికాప్టర్ ల్యాండింగ్ అవుతున్న సమయంలో హెలిప్యాడ్ సమీపంలో అగ్ని ప్రమాదం జరిగింది. వెంటనే అప్రమత్తమైన అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు మంటలను అదుపు చేశారు. దీంతో ప్రమాదం తప్పింది. హెలికాప్టర్ ల్యాండ్ కోసం ఇచ్చిన సిగ్నల్ బుల్లెట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.

## అక్టోబర్‌లో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక:

**పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**

**హైదరాబాద్ పెన్ పవర్:**అక్టోబర్‌లో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక ఉంటుందని తెలిపారు. అలాగే, ఇకపై డిజిటల్ సభ్యత్వాలు తీసుకోవాలని నిర్ణయించామని మాజీ మంత్రి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ చెప్పారు. బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలు, వరంగల్ సభ తర్వాత కొత్తగా సభ్యత్వాలు తీసుకుంటామని చెప్పారు. శనివారం తెలంగాణ భవన్‌లో గ్రేటర్ హైదరాబాద్ బిఆర్ఎస్ నేతలతో కెటిఆర్ సమావేశమయ్యారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు ఈ సమావేశానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా రజతోత్సవ కార్యక్రమాలు, వరంగల్ బహిరంగ సభపై నేతలకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ.. కార్యకర్తలకు ట్రైనింగ్ ఇప్పిస్తామని.. కార్యకర్తలకు విషయాలపై అవగాహన ఉంటేనే మాట్లాడగలరన్నారని కెటిఆర్ అన్నారు.

## దేశ రాజధాని ఢిల్లీలో ఘోర ప్రమాదం.. భవనం కుప్పకూలి నలుగురు మృతి

**హైదరాబాద్ పెన్ పవర్:** దేశ రాజధాని ఢిల్లీలో ఘోర ప్రమాదం జరిగింది. ఓ భవనం కుప్పకూలి నలుగురు మృతి చెందిన విషాద సంఘటన ఢిల్లీ నగరంలోని ముస్తఫాబాద్ ప్రాంతంలో చోటుచేసుకుంది. శనివారం తెల్లవారుజామున ముస్తఫాబాద్ ప్రాంతంలో ఒక భవనం కూలిపోయిందని.. శిథిలాల కింద చాలా మంది చిక్కుకున్నారని పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు.శిథిలాల క్రింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఈ ఘటనలో గాయపడిన వారిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు.

# జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరిస్తాం

**హైదరాబాద్ పెన్ పవర్:**

జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరిస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. కౌన్సిలర్లకు విప్ జారీ చేస్తామని, ధిక్కరించిన వారిపై చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. హైదరాబాద్‌లోని కాలనీలు, బస్తీల్లో పార్టీ జెండా ఎగురవేసి, 27న జరిగే ఆవిర్భావ సభ కోసం దండులా కదలాలని పిలుపునిచ్చారు. ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ ఆవిర్భావ సభ తెలంఆణ ప్రజల ఇంటి పండుగ అని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ నేతలు, కార్యకర్తలతో తెలంగాణ భవన్‌లో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ సన్నాహక సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి పిచ్చి పనులతో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో అసహ్యం పెరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రజలే బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తారని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ సాధించిన విజయాలు అసమాన్యమైనవని, అనితర సాధ్యమైనవని కొనియాడారు. 2017 జీహెచ్ఎంసీ ఎన్నికల్లో 150కి 99 కార్పొరేట్ స్థానాలు గెలిచి బీఆర్ఎస్ చరిత్ర సృష్టించిందని చెప్పారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్‌లో క్లీన్ స్వీప్ చేశామన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఓఆర్ఆర్ లోపల గులాబీ జెండానే ఎగిరిందని తెలిపారు. హైదరాబాద్ వాసుల ముందు కాంగ్రెస్, బీజేపీ మాయమాటలు, దొంగనాటకాలు పనిచేయవని అన్నారు.హైడ్రా



పేరుతో సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అరాచకం సృష్టించారని కేటీఆర్ అన్నారు. తన అన్న ఇంటిని కూల్చలేదు, ధనవంతుల ఇళ్లను ముట్టుకోలేదని తెలిపారు. గరీబోళ్ల ఇండ్లను కోర్టు సెలవులు చూసుకుని హైడ్రా ప్రతాపం చూపించిందని విమర్శించారు. హైకోర్టు మొట్టికాయలు వేసినా హైడ్రా తన పనితీరు మార్చుకోలేదని అన్నారు. హైడ్రా దెబ్బ, రేవంత్ చేతగానితనానికి హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ పతనమైందని తెలిపారు. లక్ష మంది ఉపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రెక్కాడితే గాని డొక్కాడని పేదల కడుపు కాంగ్రెస్ కొట్టిందని అన్నారు. ఆరు గ్యారంటీల అమలుకు డబ్బులు లేవని అంటున్న సీఎం రేవంత్ రెడ్డి.. లక్షన్నర కోట్లతో మూసీ సుందరీకరణ అంటున్నారని మండిపడ్డారు. మూసీతో మురిసే రైతులు ఎందరు? వచ్చే ఉద్యోగాలు ఎన్ని? అని అంటే రేవంత్ రెడ్డి దగ్గర సమాధానం లేదని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఎస్టీపీలను కట్టి మూసీలోకి వ్యర్థాలు పోకుండా చేశామని గుర్తుచేశారు. మూసీ కోసం ఇండ్లను కోల్పోయినవారు బూతులు తిడితే కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాగా, ఈ సన్నాహక సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేషన్ ఛైర్మన్లు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# సోనియా, రాహుల్‌లపై మోడీ, అమిత్ షాల కక్ష సాధింపు చర్య

- **యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మోహన్**
- **సోనియా, రాహుల్‌పై కేసులు పెట్టడంపై ఆందోళన**
- **హైదరాబాద్ లో భారీ నిరసన - అరెస్ట్**
- **బహదూర్ పుర పోలీస్ స్టేషన్ కు అందే మొహన్ తదితరులు తరలింపు**

**హైదరాబాద్ పెన్ పవర్:**ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్‌షాలు సోనియా, రాహుల్‌లపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ, రాహుల్ గాంధీలపై బీజేపీ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించడాన్ని నిరసిస్తూ శనివారం హైదరాబాద్ లో ఈడి కార్యాలయాన్ని యువజన కాంగ్రెస్ ముట్టడి ప్రయత్నం చేసింది. కాంగ్రెస్ శ్రేణులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతూ.. ఈడీ కార్యాలయాన్ని ముట్టడించే ప్రయత్నం చేశారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్, ఉపాధ్యక్షులు హారుణ్ గౌడ్, దీపక్ ప్రజ్ఞ, ప్రధాన కార్యదర్శి అందే మోహన్, షాద్ నగర్ అసెంబ్లీ అధ్యక్షులు రాజేష్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రేమ్ కుమార్ వంశీ గౌడ్ తదితరులు ముట్టడికి హాజరయ్యారు. ఈ సందర్భంగా అందేమోహన్ తదితరులను పోలీసులు బలవంతంగా అడ్డుకొని బహదూర్ పుర పోలీస్ స్టేషన్ కు అరెస్ట్ చేసి తరలించారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో అందేమోహన్ పేర్కొంటూ.. నేషనల్ హెరాల్డ్ పత్రిక కేసులో ఈడీ సోనియా, రాహుల్‌గాంధీ పేర్లను చేర్చడం దారుణమన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారం చేపట్టిన తరువాత కాంగ్రెస్ నాయకులపై ఈడీ దాడులు కొనసాగు తున్నా యని, బీజేపీ నిజస్వరూపాన్ని ప్రజలు గమ నిస్తున్నారన్నారు. సామాజిక దృక్పథంతో జవహర్‌లాల్‌నెహ్రూ పత్రికను స్థాపించారని, ఆర్థిక ఇబ్బందులతో పత్రికను మూసివేసి నప్పటికి ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్‌షాలు సోనియా, రాహుల్‌లపై కక్ష సాధింపు చర్య లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. బీజేపీ కక్ష సాధింపు చర్యలు మానుకోకపోతే దేశ వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో వంశి గౌడ్ అందె శ్రీకాంత్ లడ్డు యాదవ్ తేజ కిరణ్ అజయ్ అమర్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..